

# 'విజయ' కాలేజీలో వార్షికోత్సవం అదుర్స్

- అంబరాన్ని తాకిన విజయ ఇంజనీరింగ్ కాలేజీ వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ గంటా రమేష్
- కళాశాల జీవితం ఓ మధురాను భూతి.. చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్
- తన గాత్రంతో వేడులకను ఉర్రూతలూగించిన సినీ నేపథ్య గాయకుడు హేమచంద్ర
- విజ్ఞాన శిఖరం విజయ ఇంజనీరింగ్ కాలేజీ అంటూ పలువురి ప్రశంసలు
- విద్యార్థుల కలల సౌధంలా కాలేజీ పరిఢవిల్లుతోందన్న ప్రొ.గంటా
- ఆద్యంతం ఆకట్టుకున్న వార్షికోత్సవ వేడుకలు

వనం నాగయ్య, కెరటం న్యూస్





గురువారం విజయ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకలు అదుర్స్ అనిపించాయి. ఒక వైపు గాయకుడు హేమచంద్ర తన గాత్రంతో వేడుకలకు హాజరైన వారిని మంత్ర ముగ్దులను చేయగా, మరో వైపు కాలేజీ యూత్ నిర్వహించిన కల్చరల్ కార్యక్రమాలు ఔరా అనిపించాయి. అంబరాన్ని తాకేలా నిర్వహించిన విజయ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవానికి కాకతీయ యూనివర్సిటీ ఫార్మర్ ప్రొఫెసర్ గంటా రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్, కన్వీనర్లు ఇతర అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల జీవితం అనేది చాలా అమూల్య మైనదనీ, ఎన్నో అనుభవాలు మధురా నుభూతులు స్నేహితులను ఇస్తుం దన్నారు. విద్యార్థులందరికీ జీవితానికి అవసరమైన పాఠాలను నేర్పిస్తుం దన్నారు. విద్యార్థులు జీవితం యొక్క విలువను తెలుసుకొని దానికి కావలసిన విషయాలను పెంపొందించు కోవాలన్నారు. మంచి విద్యా బుద్ధులు నేర్చుకుని ఉద్యోగాలతో కళాశాల నుంచి బయటకు వెళ్లాలన్నారు. కళాశాలలో విద్యకు వికాసానికి కావలసిన అన్ని వసతులను సమకూర్చా

విజయ ఇంజనీరింగ్ కాలేజీ వార్షికోత్సవ వేడుకలను జ్యోతిప్రజ్వలన చేస్తున్న వైస్ చైర్మన్ విజయలక్ష్మి



మన్నారు. ఇటీవల విడుదల చేసిన జెఎన్టియు ఫలితాల్లో తమ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారన్నారు. తమ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో చాలామంది విద్యార్థులు మల్టీనేషనల్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదిం చారన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి భావిభారత పౌరులుగా తీర్చి విధానంలో తమకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని ముఖ్యంగా కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని అభినం దించారు. అనంతరం గంటా రమేష్ మాట్లాడుతూ విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యతో పాటు విజ్ఞానాన్ని ఇస్తూ ఉత్తమ ఫలితాలను రాబట్టడంలో ముందు వరుసలో ఉన్నది అనటానికి ఎలాంటి సందేహం లేదు అన్నారు. విద్యార్థులు కళాశాలలో ఉన్న అన్ని వసతులను సద్వినియోగం చేసుకుని జీవితంలో సక్సెస్ సాధించాలి అని చెప్పారు. విద్యార్థులకు తన శుభాకాంక్షలను తెలియజేశారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి తన శుభాకాంక్షలను విద్యార్థులకు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో విద్యార్థులు ఎకడమిక్స్ లో చూపించి ఇంకా మంచి ఫలితాలను రాబట్టి, మంచి ఉద్యోగాలు సంపాదించి కళాశాలకి తమ పేరెంట్స్ కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలన్నారు. వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన క్రీడలలో



గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆట పాటలతో డాన్సులతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ హేమచంద్ర హాజరై తన గాత్రంతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. జాన్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య, డీన్ ఎక్కడ మిక్స్ డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ ఆయుష తరుణం కోకన్వీనర్ వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.